తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
23 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



# పుట్టగొడుగుల్లా ఇటుకబట్టీలు

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు తయారౌతున్నాయి. ఇటుక బట్టీ ఏర్పాటు చేయాలంటే ముందుగా గ్రామ పంచాయితీతో పాటు మైనింగ్, రెవెన్యూ, పరిశ్రమశాఖ, కార్మికశాఖ, విద్యుత్ శాఖ, రవాణ శాఖల, నాలా పర్మిషన్ ,నుండి అనుమతి తీసుకొని బట్టీలు ఎర్పాటు చేసుకోవాలి. భీమదేవరపల్లి మండలంలో అవి ఏవి కనిపించడంలేదు. పంట పొలాలలో ఏర్పాటు చేయడమే కాకుండా స్థానికంగా ఉండే వనరులన్ని కొల్లగొడుతున్నారు. ఏళ్ళ తరబడి వ్యాపారాలు కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. జనావాసాలకు 5కిలో మిటర్ల దూరంలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకోవాలి.అలాగే వ్యవసాయ భూమికి నాలా సుంకం చెల్లించి అనుమతి తీసుకున్న తర్వాతే పనులు ప్రారంబించాలి.వీటిలో ఏ ఒక్కటి అనుమతి లేకున్నా సదరు నిర్వాహకునిపై చర్యలు తీసుకొని బట్టిలను సీజ్ చేసే అధికారం రెవెన్యూ అధికారులకు ఉన్న. ఒక్కరిపై నైనా కూడా చర్యలు చేపట్టలేదు. గ్రామస్థాయిలో బహిరంగ వ్యాపారాలు కొనసాగిస్తున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహ రిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా ఇచ్చే 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుదును తమ వ్యాపారాలకు వాడుకుంటున్నారు. పంట భూముల్ల లో ఉన్న బోరలను సైతం అనుగుణంగా వాడుకుంటున్నారు. పరిసర ప్రాంతంలలోని కుంటల్లో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలించి ఇటికల తయారీకి ఉపయోగిస్తున్నారు.

*- భీమదేవరపల్లి, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :*

**హనుమాన్ టెంపుల్ పక్కనే అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహణ**





జగన్నాధపురం హైవే రోడ్డు హుజురాబాద్ కు వెళ్లే పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు గాలికి బూడిద కొట్టుకోవచ్చి కండ్లల్లో పడడం వల్ల రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.ఇటుక బట్టీల వ్యాపారులు ఎక్కువగా చతిస్గడ్, ఒడిశా, నుంచి కార్మికులను తీసుకొస్తుంటారు. కార్మికులకు అన్ని సౌకర్యాలు యజమాని కల్పించాలి. అవి ఏవి సౌకర్యాలు కనిపించడం లేదు ఇందులో బాల కార్మికులే ఎక్కువగా ఉండడం గమనార్హం. ప్రతి ఇటుక బట్టి వ్యాపారి వద్ద సుమారు నలుగురు నుంచి ఐదుగురు వరకు బాల కార్మికులే పనిచేస్తుంటారు అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టిలపై చర్యలు తీసుకోవాలని పరువులు కోరుతున్నారు.

### అక్రమంగా మట్టి తవ్వకాలు...

చెరువు నుండి నల్ల మట్టిని వందల ట్రిప్పులను డంపింగ్ చేసుకొని అధికారుల అండతో వ్యాపారిది ఆడింది ఆట పాడింది పాటగా మిగతా 2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో గడువులోగా

# పనులు పూర్తిచేయాలి

- **నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**



నిర్మల్ బ్యూరో, ఏప్రిల్22 (జనంసాక్షి) : అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనులను ప్రారంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 672 ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యాలు, సౌర ఫలకల ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, స్లాబ్ల మరమ్మతులు, గ్రిల్స్ ఏర్పాటు, ఇతర మౌళిక సదుపాయాల కల్పన, మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఈజీఎస్ కింద మరుగుదొడ్లను నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. పనుల ప్రారంభానికి ముందు, పనులు పూర్తి అయిన తర్వాత ఫోటోలతో కూడిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, డిఆర్ డిఓ విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, వెంకటేశ్వర్ రావ్, మనోహర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో దాడి

- **ముగ్గురికి గాయాలు**
- **ఫిర్యాదు ఇచ్చిన కేసు నమోదు చేయని పోలీసులు**



పెద్దవంగర ఏప్రిల్ 22(జనం సాక్షి) : కత్తులతో దాడి ముగ్గురికి గాయాలు సంఘటన చోటు చేసుకున్నది మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో గౌడ కులస్తుల మధ్య గత కొంతకాలంగా ఆధిపత్య పోరు జరుగుతుంది. ప్రత్యక్ష సాక్షులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రంలోని గౌడ కులంలో ఆధిపత్య పోరు గత కొంతకాలంగా సాగుతుంది.ఆదివారం రాత్రి రెండు వర్గాల మధ్య గొడవ ప్రారంభమై ఒక వర్గం వారు అనపురం సాయి, అనపురం యాకయ్య, అనపురం విక్రమ్, అనపురం సంజయ్, అనపురం స్వరూప నలుగురు కలిసి మరో వర్గం వారిపై తండాల యాకయ్య, మందపురి సందీప్, మందపురి వెంకటమ్మలపై కత్తులతో దాడి చేయడంతో తాండాలా యాకయ్యకు కడుపులో గాయమైంది. మందపురి సందీప్ కు కాలుకు గాయమైంది. మందపురి వెంకటమ్మ చేతికి గాయమైంది. గమనించిన స్థానికులు వెంటనే ఇరువర్గాల వారిని సముదాయించి చికిత్స నిమిత్తం గాయాలైన వారిని తొర్రూర్ లోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. దీనిపై ఏఎస్ఐ రాజారామ్ ను వివరణ కోరగా ఎస్సై అందుబాటులో లేదని, రైటర్ ను అడగాలని, ఫిర్యాదు అందలేదని పొంతనలేని సమాధానం చెప్పారు. గాయాలైన వారిని వివరణ కోరగా ఆదివారం రాత్రి ఫిర్యాదు పోలీస్ స్టేషన్లో ఇచ్చామని చెప్పారు. కత్తులతో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా పోలీసులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని స్థానికులు గుసగుసలు ఆడుతున్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- రైతులు అధైర్య పడొద్దు
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**చిట్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** యాసంగి ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండలంలోని అందుకుతండా, గిద్దముత్తారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా తగు చర్యలు చేపట్టి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కనీస మద్దతు



ధర కంటే తక్కువ ధరకు ధాన్యం విక్రయించొద్దని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడానికి జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ 2203 , బి గ్రేడ్ రకానికి రూ 2183 మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దతు ధరకంటే తక్కువకు విక్రయించొద్దని, ఎవరైనా తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా వ్యవసాయ అధికారులు సూచించిన తేదీల్లో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తూనే రైతులు అధైర్యపడవద్దని వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య బోధన



**నల్లబెల్లి ఏప్రిల్ 22 (జనం సాక్షి):** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరు గైన విద్య బోధన జరుగుతుందని రామ తీర్థం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. తెలంగాణ గురుకుల పాఠశాలలకు రామతీర్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎంపికైన సందర్భంగా పాఠశాలలో అభినందన సన్మాన సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసి విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ గుణాత్మకమైన విద్య బోధన జరుగుతుందన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఉన్నత విద్యను బోధిస్తూ విద్యార్థుల ప్రగతికి కారకులైన ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అనురాధ, పంచాయతీ కార్యదర్శి రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్, కోమల, వెంకటేష్, నవ్య, శ్రీలత, నీరజ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం



**ఖానాపూర్ రూరల్ 22 ఏప్రిల్ (జనం సాక్షి):** అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి ఆరోగ్యం లక్ష్యం గా అంగన్వాడీ సెంటర్ లు పని చేస్తున్నాయని ఖానాపూర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ శ్రీలత అన్నారు. సోమవారం సుర్జాపూర్ హరిజన వాడ అంగన్వాడీ సెంటర్ లో ఎర్లీ చైల్డ్ ఉడ్ కేర్ ఎడ్యుకేషన్ దే ని నిర్వహించారు. సెంటర్ లో చదువుకున్న విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించిన ప్రోగ్రెస్ రిపోర్ట్ లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఊర్మిల, సులోచన, సరస్వతి, వైశాలి, రమ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఆలయం ముస్తాబు

- రంగసాయిపేట బెస్తం చెరువు వద్ద ఏర్పాట్లు
- ఈనెల 24 నుండి 26 వరకు ఉత్సవాలు



**వరంగల్ ఈస్ట్,ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట బెస్తన్ చెరువు వద్ద శ్రీ గంగమ్మ తల్లి పోతరాజు స్వామి శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఈ మేరకు శ్రీ గంగమ్మ తల్లి ఆలయ కమిటీ తెలిపింది. ఈనెల 24న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా ఉదయం ఏడు గంటలకు మంగళ వాయిద్యములచే గణపతి పూజ, సర్వ ప్రాయశ్చిత్తం యాగశాల ప్రవేశం ద్వారా తోరణ పూజ పుణ్యా వచనం మాతృ కాల పూజలు గంగమ్మ తల్లి పోతురాజు స్వామి ఆవాహన ప్రతిష్ట యాగ ప్రారంభం మొదలైన కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం 6 గంటలకు సర్వదేవతల ఆవాహన రుద్రహోమం పంచమూర్తుల హోమాలు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి. ఈనెల 25న గురువారం ఉదయం ఏడు గంటలకు ఉపనిషత్ పారాయణం వేద పారాయణం శ్రీ గణాధిపతి పూజ మూల మంత్రాను స్థాన హవనములు ఉంటాయి. ఉదయం 10 గంటలకు అత్యంత వైభవంగా గ్రామోత్సవం మంగళ వాయిద్యములచే ప్రతిష్టా విగ్రహముల ఊరేగింపు బలిహరణలు జరుగుతాయి. సాయంత్రం 6 గంటలకు సాయంత్రం ధాన్యాధివాసము, ఫల పుష్పాదివాసములు, సయ్యది వాసము నిద్ర వాహనము హోమములు తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. ఈనెల 26న శుక్రవారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, స్థాపిత దేవా యజనము మొదలైన పూజలుంటాయి. ఉదయం 11 గంటల 29 నిమిషాలకు మంగళ వాయిద్యములచే వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజ దంపతులచే సుముహూర్తములో శ్రీ గంగమ్మ తల్లి, పోతరాజు స్వామి శిఖర కలశ ప్రతిష్టాపన కుంభం పోయుట దృష్టిస్తాపన గోదర్శనము జయ పూర్ణాహుతి మొదలైన పూజా కార్యక్రమాలు ఉంటాయి. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మహా అన్నదాన ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనెల 27న శనివారం రోజున సాయంత్రం 4గంటల నుండి అమ్మవారికి బోనాలను సమర్పించే కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని శ్రీ గంగమ్మ తల్లి ఆలయ కమిటీ తెలిపింది.

## మండల యూత్ ఇన్చార్జిల ఎన్నిక

**కొత్తగూడ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారాం మండల యూత్ ఇంచార్జిలను మంత్రి సీతక్క నియమించారు. కొత్తగూడ మండలం నుండి చొప్పరి కుమార స్వామి, గొంది రాజు, గంగారాం మండలం నుండి ఈసం నరేష్, జున్ను అశోక్, ఈక సుమన్‌లు నియమితులయ్యారు. పైడాకుల అశోక్ (అసెంబ్లీ) కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పార్లమెంట్ యూత్ ఇంచార్జి కుంజ సూర్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని సూచించారు.

## వరంగల్ జిల్లా ఉర్సు కరీమాబాద్ 108 సిబ్బందికి ఉత్తమ అవార్డు

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసులో 2023 -24 సంవత్సరానికి గాను ఉత్తమ సేవలు అందించినందుకు మన వరంగల్ జిల్లా ఉర్సు కరీమాబాద్ 108 సిబ్బంది ఎంపిక కావడం జరిగినది. ఫిబ్రవరి నెల లో గూడ్స్ వాహనం నకు రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ జరిగినది ఆ సమయంలో డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడం జరిగింది, సమయానికి సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ను సురక్షితంగా బయటకు తీయడం జరిగింది. తరువాత తగు ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన ఉర్సు కరీమాబాద్ 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గడ్డమీద క్రాంతి, పైలట్ పులి సేరు చంద్రసేన అవార్డుకు ఎంపిక కావడం జరిగినది. హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ మరియు స్టేట్ ఆపరేషన్ హెడ్ ఖలీద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



# పుట్టగొడుగుల్లా ఇటుక బట్టీలు..

మారింది. పంట పొలాలను సైతం వదలకుండా ఇటిక వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు లాగా నడిపిస్తున్నారు. వ్యవసాయానికి వచ్చే విద్యుత్ను తమ వ్యాపారానికి వాడుకుంటున్న విద్యుత్ అధికారులు స్పందించడంలేదు. గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో భట్టీలను ఏర్పాటు చేయా లనే నిబంధనలు ఉన్న గ్రామానికి కూత వేటు దూరంలోనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేశారు. ఇటుక బట్టి లు కాల్చిన సమయంలో వెలువడే పొగతో గ్రామస్తులు ఆరోగ్యానికి గురై ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకున్నా; నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇటుక బట్టీ గ్రామస్తుల ప్రాణాలతో చలగాడమాడే ఇటుక బట్టీలను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహణ ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు గ్రామాలకు అతి సమీపంలోనే నిర్వహణ శ్వాసకోశ ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కన్నెత్తి చూడని పలు శాఖల అధికారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా ఇటుక బట్టీలు నిర్వహించే యజమానులు మాకెవరు అడ్డుమెత్తం మేమే అన్నట్లుగా వ్యవహరించడం మరో విశేషం. గ్రామాలలో నివాసాల సమీపంలోనే ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పట్టించుకోని అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల బట్టీలు వెలుస్తున్నా, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఎవరూ కూడా కనీసం కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నిత్యం అధికారులు ప్రజా ప్రతినిధులు తిరిగే ప్రధాన రోడ్ల వెంట నిబంధనలకు విరుద్ధంగా వెలిసినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల నిత్యం కాలుష్యం ఇబ్బందు లు పడుతున్నామని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పలు శాఖలకు సంబంధించిన అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలి



● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్

**తొర్రూరు టౌన్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** ఈనెల 24 న హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలలో 5గ్యారంటీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలో 10ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు చేసింది శూన్యం అని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల పని చేయాలన్నారు.మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటరమణ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,తాళ్లపల్లి బిక్షం గౌడ్,నల్లమాస సమ్మయ్య గౌడ్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎస్టీ,బీసీ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ రవి నాయక్, దీకొండ మధు గౌడ్,బచ్చలి లక్ష్మణ్,కాంగ్రెస్ మండల నాయకులు వెంకట్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్,జక్కుల రాం రెడ్డి, బాలకృష్ణ, మల్లారెడ్డి,ఎనగందుల శ్రీనివాస్,మూల రాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్

● కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలి: అక్బర్ ఖాన్

**మహదేవపూర్ ఏప్రిల్ 22( జనం సాక్షి) :** నేడు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దీళ్ల శీను బాబు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు మహదేవపూర్ లోని చౌవిదార్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హాజరవుతారని ఇట్టి కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కు మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎస్సీ సెల్ బీసీ సెల్ మైనార్టీ సెల్ మహిళ నాయకురాలు కార్యకర్తలు మాజీ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ పిలుపునిచ్చారు.

## నేడు గోదావరి నది హారతి

**మహదేవపూర్ ఏప్రిల్ 22( జనం సాక్షి) :** పౌర్ణమి పర్వదిన సందర్భంగా మంగళవారం సాయంత్రం 5- 30 గంటలకు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడును హారతి కార్యక్రమానికి అధికారులు పాత్రికేయులు గ్రామస్తులు వ్యాపారస్తులు పాల్గొనగలరని కాళేశ్వరం దేవస్థానం ఈవో తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ



**చిట్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన చింతల మల్లయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపం తెలిపారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ ,పువ్వాటి హరికృష్ణ, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, కొత్త శ్రీనివాస్ , కోడెల రాజమల్లు, తనకు మధు, వేణువంక శ్రీదేవి, బాలకృష్ణ, చంద్రమౌళి, రాజిరెడ్డి, బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24న కడియం కావ్య నామినేషన్

● సభకు భారీగా తరలిరావాలి

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి ఆగస్టు 22 (జనం సాక్షి) :** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ఈనెల 24న దాఖలు చేసే నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ కార్యక్రమంలో భాగంగా 24న మడికొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ నియోజకవర్గస్థాయి లో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజర వుతున్నారని తెలిపారు. బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి 5 గ్యారెంటీలను అమలు చేశారని తెలిపారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య కు లక్ష ఓట్ల మెజారిటీ సాధించేందుకు ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేస్తూ సైనికుని వలె పని చేయాలని సూచించారు. బిజెపి ఎంపీ అభ్యర్థిని వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తిరస్కరించారని, పార్లమెంటు ఎన్నికల్లో అదే పరిస్థితి ఎదురవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, వల్మిడీ ఆలయ వైస్ చైర్మన్ నారగోని ఎల్లయ్య గౌడ్, నాయకులు బండపల్లి వెంకన్న గౌడ్, జోగు పరశురాములు, పోగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 22(జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన (18) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఎం సివిల్ సప్లయి రాంపతి, ఎల్ డి ఎం రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డిఈఓ పాణిని, ఇతర అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఓటరు అవగాహనపై స్వీప్ కార్యక్రమాలు



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 22(జనంసాక్షి ):** సోమవారం నాడు, జిల్లాలోని చౌడారం కేజీబివి విద్యార్థినులచే స్థానిక బస్ స్టాండ్ లో ఫ్లాష్ మాబ్. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించే పాటతో ఓటరు లిస్టులో పేరు ఎలా చూసుకోవాలి, ఓటరు పేరు ఏ పోలింగ్ బూత్ లో ఉన్నది, ఓటు అవశ్యకతను వివరించడం, నిజాయితీగా ఓటు వేయాలనే సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, డీఈఓ రాము, గౌసియా బేగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)** వరంగల్ పార్లమెంట్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు.ఈ రోజు ఉద యం మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలి సి భద్రకాళి అమ్మవారిని దర్శించ ుకొని ప్రత్యేక పూజలు చేసిన అనం తరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ,కేఆర్ నాగ ురాజు,దొమ్మటి సాంబయ్యలతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య కి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



**ములుగు బ్యూరో,ఏప్రిల్22(జనం సాక్షి):**–ఈనెల 24వ తారీఖున ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదల అవుతున్న దృష్ట్యా విద్యార్థులు పరీక్షలో ఫెయిల్ అయితే తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోను కాకూడదని తిరిగి మళ్లీ పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆత్మహత్యలకు పాల్పడకూడ ుదని, విద్యార్థులు మనో ధైర్యంతో మాన సిక ఒత్తిడిని జయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఒక ప్రక టనలో జిల్లాలోని విద్యార్థులందరికీ పిలుపునిచ్చారు.ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అయినట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉప యోగిం చుకో వాలని,వారు వెంటనే టోల్ ఫ్రీ టెలి మానస కాల్ సెంటర్ 14416 నంబర్ కు కాల్ చేసి సంప్రదించాలని లేదా ములుగు జిల్లా ఆస్పత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందు బాటులో ఉన్నారని,వారిని సంప్రదించాలని వారికి కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందిం చేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని,పిల్లల పట్ల వారు బాధ్యతా యుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని, కలిగించాలని టెలి మానస టోల్ ఫ్రీ నెంబర్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

# రంగసాయిపేటలో పెద్ద రథంపై సీతారాముల ఊరేగింపు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని రంగసాయిపేట శ్రీ సీతారా మచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పెద్ద రథంపై స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి మంగళహారతులు పట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ ఆచార్యులు భక్తుల పేరు అర్చనలు చేసి ఆశీర్వాదాలు అందించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామకృష్ణ తోపాటు ఉత్సవ కమిటీ నిర్వాహకులు శ్రీరామనవమి ఉత్సవా లతో పాటు భక్తులకు అన్ని రకాల ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి శ్రీ సీతారాముల నాగవెల్లి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్రీధర్ ఆచార్యులు వివరించారు. ఉత్సవ నిర్వాహకులు ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కెదల జనార్ధన్, వల్పదాస్ కృష్ణ, వద్దిరాజు రంగారావు, శ్యాంసుందర్రావు, లక్ష్మీకాంతరావు, బోలుగోడు అనిల్, సుమన్ రవళి, శిరీష్ ,అనిల్, సోమా అనిల్, మనోహర్, విలాసాగరం శ్రీనివాస్, ప్రశాంత్, కొడిపాక రమాదేవి, సరిత, సుజాత, సుదర్శన్ తదితరులు ఉత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేశారు.

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్ట్ బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 22 (జనం సాక్షి)** బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ బిజెపి దాన్ని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ నా యకులు పిలుపునిచ్చారు. నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవం మరియు ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమం నిర్వహిం చారు.ముందుగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వ రరావు జెండా ఎగురవేశారు అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు గంగుల దయాకర్ మరియు పి డి ఎస్ యు రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు తీగల జీవన్ మాట్లాడారు.గత పది సంవత్సరాల కాలంలో భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నదని వారన్నారు.రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేసి ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకుని ప్రజాస్వామిక నియంతృత్వ విధానాలతో విప్లవ కారులు మరియు ఇతర ప్రజాస్వామిక ,ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు అణచివేతలు కొనసాగిస్తుందని వారు విమర్శించారు. మోడీ ప్రభుత్వం రైతాంగ ఉద్యమ నాయకులకు ఇచ్చిన కనీస మద్దతు ధర




హక్కు చట్టం రుణమాఫీ అక్రమ కేసులు ఎత్తివేత మొదలగు వాటిపై కప్పదాటు విధానాలను అనుసరించిందని వారు విమర్శి ంచారు.బడా కార్పొరేట్ దోపిడీదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి దోపిడి వర్గాల ఏజెంట్ గా మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని వారన్నారు రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాల కూటమిని ఓడించాలని ప్రజలను వారు కోరారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు గండ్రతి హరిబాబు ఇనుముల కృష్ణ వీరన్న గద్దల ప్రభాకర్ రాజు ఎండి అక్బర్ బండి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు అలసత్వాన్ని సహించం బి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

## సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 22(జనంసాక్షి ):** గత ఏడు రోజులుగా జనగామ వ్యవ సాయ మార్కెట్ కు సుదీర దూరం నుండి విచ్చేసిన రైతాం గం, ఇటు వ్యాపార వర్గాలకు, అటు ప్రభుత్వ అధికారులకు సరైన పద్ధతిలో అమ్మకాలు, తూ కాలు విషయంలో వచ్చిన టు వంటి మనస్పర్థలు గతంలో ఉన్నటువంటి అధికారులు జా పృం చేయడం వల్ల నిర్లక్ష్యం వహించడం వల్ల ఆ అధికారుల మీద ప్రభు త్వపరంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయమై గత ఏడు రోజులుగా జిల్లా కలెక్టర్ గారు వ్యవసాయ మార్కెట్ ను బందు చేయించడం జరిగింది. ఆ విషయంలో రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకురాగా, రైతులకు చాలా కాలంగా వ్యవసాయ మార్కెట్లో ధా న్యం పోస ుకో వడం ఇబ్బంది అవుతుందని వారికి వెంటనే సత్వర పరి ష్కా రం చేయాలని కొనుగోలు చేయ డం కోసం జన గామ జిల్లా కలె క్టర్ ని సంప్రదించి వెంటనే మార్కెట్ తెరిచే విధంగా రైతులు పడుతున్న టువంటి ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి విషయమై రైతు సంఘాలు, వ్యాపారులు, ప్రభుత్వ అధి కారులతో చర్చించి ఈరోజు రెండు గంటలకు మార్కెట్ ఓపెన్ చేసి గత ఏడు రోజులుగా పేరుకుపోయినటువంటి ధాన్యా న్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులం దరికీ కూడా న్యాయం చేయాలని, మాయి శ్చర్ 17 లోపు ఉన్నవాటికి కాకుండా కొంత అటు ఇటుగా ఉన్నా కూడా కొనుగోలు చేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను చెల్లించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది. ఈ విషయమై జనగాం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గత ఏడు రోజులుగా నిలువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం చర్యలు ప్రారంభించారు.ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు గేట్లు తెరుస్తామని కొనుగోలు చేస్తామని వారు తెలపడం జరిగింది .రైతాంగ సమస్యలపై పూర్తి సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి సహకరించినటువంటి జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ జాయింట్ కలెక్టర్ అలాగే ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి నటువంటి రైతు సంఘం నాయకులకు ట్రేడర్స్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



**పాలకుర్తి, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న. మండల కార్యదర్శి మాచర్ల సారయ్య. మండల నాయకులు సోమసత్యం అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఎఫ్ ఎస్ సిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన వారి ధాన్యాన్ని సిపిఎం బృందం సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్లు ఆరబోసుకునేందుకు రైతులకు స్థలం కేటాయించకపోవడం వల్లనే రైతులు రోడ్లపై ఆరబోసారని అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. లక్షలు వెచ్చించి పాలకుర్తి మండల కేంద్రంలో మార్కెట్ యార్డు నిర్మించినప్పటికీ వరి ధాన్యాన్ని విక్రయించడంలో ఉన్న ఇబ్బందులు ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు లక్షలు కొద్ది అప్పు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టారని వర్షాల వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగుచేసిన పంటకు గిట్టుబాటు ధర కోసం రైతులు ఎదురుచూస్తు ఆందోళనకు ఆవేదనకు గురవుతున్నారన్నారు.వాతావరణ వర్షాభావం పరిస్థితుల్లో రైతాంగం పండించిన పంటకు ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. వెంటనే మండల అధికారులు చర్యలు తీసుకొని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముసుకు ఇంద్రారెడ్డి,దండంపల్లి సోమన్న, రైతులు దేశ బోయిన సతీష్, కే ధనమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించుకోవాలి

**పీహెచ్సీలో ఓపీ సేవలను పెంచాలి**
**ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన**
**అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 22(జనంసాక్షి ):** సోమవారం నాడు, జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తని ఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డు రూంను పరిశీ లించారు. అలాగే రికార్డులను తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ధరణి పెండింగ్ దర ఖాస్తుల గురించి ఆరా తీశారు. అంతేకాకుండా పెండింగ్ దర ఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం స్థానిక (తరిగొప్పుల మండలం) కేజీబీవీ (బాలికల) పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, గేట్, విద్యుత్, తదితర మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు అందించే భోజనం గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని సిబ్బందికి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా స్థానిక (తరిగొప్పుల మం డలం) అబ్దుల్ నాగారం గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, ధాన్యం తేమ శాతం (17%)గా ఉండాలని వివరించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర (ఏ గ్రేడ్ – రూ. 2203, కామన్ గ్రేడ్ – రూ. 2183) పొందాలని తెలిపారుఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని స్థానిక వాసి అయిన రైతు నరేష్ స్పందిస్తూ.. తమకు అర ఎకరం పొలం ఉందని, పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఈ నెల 21వ(నిన్న) తేదీన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా, తేమ శాతం ఎక్కువగా ఉన్నందున 17 శాతానికి రావాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సూచనల మేరకు కొనుగోలు కేంద్రంలో ఆరబోసినట్లు తెలియజేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేవని, అధికారులు సహకారం అందిస్తున్నారని, ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు వివరించారు. అనంతరం నర్మెట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ ల గురించి ఆరా



తీశారు. పీహెచ్సీలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. రక్తపరీక్షలు సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ కిష్టయ్య, ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి, పీహెచ్సీ మెడికల్ అధికారి డా. స్టెల్లా, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తునికీ ఆకు కట్ట ధర పెంచాలి

**కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి**
**తుడుందెబ్బ డిమాండ్**



**కొత్తగూడ ఏప్రిల్ 22 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర? యాదగిరి మాట్లాడుతూ ఆదివాసీలు చెట్టు పుట్టలోనే నమ్ముకొని జీవిస్తున్నారని ఆర్థిక పంట తునికి ఆకు సేకరణ అని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఎండాకాలం లో గిరిజన, గిరిజనేతర ప్రజలకు నెల రోజుల పాటు తనికి సేకరణ చేపట్టి ఆర్థిక వనరులుగా ఉపయోగి ంచుకోవడం జరుగుతుందని అన్నారు. ఆదివాసీలు, గిరిజనేతరులు కూడా ఉదయాన్నే నాలుగు గంటలకు లేచి అడవికి వెళ్లి చెట్టు చెట్టు,గుట్ట గుట్టలు తిరుగుతూ తునికి ఆకు సేకరిస్తుంటారు.విపరీతంగా కొడుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా ఆకులు సేకరించే కూలీలకు 50 ఆకుల కట్టకు ప్రభుత్వం ఇచ్చే మూడు రూపాయలతో పాటు అదనంగా 25 పైసలు కాంట్రాక్టర్ చెల్లించాలి. తునికాకు కళ్ళాలపై పని చేస్తున్న కల్లెదారులకు హాండ్లింగ్ చార్జీలు 400 రూపాయలు చెల్లించాలని అన్నారు.ప్రాణాలకు తెగించి అకు సేకరించిన కూలీలకు గాయాలైన వారికి ఒక లక్ష,మరణించిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తుడుందెబ్బ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మల్లెల రాము, కార్యదర్శులు మల్లెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్త ప్రపంచ అన్వేషకుడు ఉపాధ్యాయుడు

**మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి**



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 22(జనంసాక్షి ):** ఉపాధ్యాయుడు నిరంతరం పుస్తక పఠనంతో పాటు ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని అన్వేషిస్తూ విద్యార్థులకు వివరిస్తూ, తిర్చిది ద్దడం లో నిరంతర శ్రామికుడిలా పనిచేసే వారే ఉపాధ్యాయుడని కోనియడారు.రఘునాథ్ పల్లి మండలంలోని దాసన్న గూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి మే మాస ంలో పదవి విరమణ చేయబోయే లోకుంట్ల.శంకరయ్య గారికి ముందస్తుగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి.వినయశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుడు నిరంతర కృషివలుడై సమా జానికి పాఠశాలకు వారధిగా ఉంటూ కార్యోన్ముఖులను చేయడానికి తానువారు కోనియడారు. లోకుంట్ల శంకరయ్య తన పదవి విరమణనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో గడపాలని ఆశిస్తున్నట్లు వారు ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో TSUTF జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మం డల అధ్యక్షుడు నాగరాజం, TTU జనగాం జిల్లా అధ్యక్షుడు భారతి రవీందర్, ప్రధా నకార్యదర్శి సమ్మయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాకయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్తిరెడ్డి శంకరయ్య సీఆర్పీలు రమేష్ శ్రీనివాస్ సెక్రటరీ సంతోష్ మరియు వారి కుటుంబ సభ్యులు కుమారుడు సృజన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే

**జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్**



**బచ్చన్నపేట ఏప్రిల్ 22( జనం సాక్షి)** వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి భువనగిరి కోటపై బిజెపి జెండా ఎగరవేస్తామని జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపు భువనగిరి బిజెపి అభ్య ర్థి బుర నర్స య్య గౌడ్ నామినేషన్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈ నామినేషన్ కార్యక్రమానికి ఎస్. జయశంకర్ (కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు) 'డాక్టర్ శ్రీ కె లక్ష్మణ్ (రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు)'పాల్గొంటారని కాబట్టి బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భాస్కర్, పాల్గొన్నారు.

# క్యామ మల్లేశంకు టైలర్ల మద్దతు



**బచ్చన్నపేట ఏప్రిల్ 22 ( జనం సాక్షి)**బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ కు టైలర్స్ అందరు మద్దతు తెలుపు తున్నారని టైలర్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటేస్తామని టైలర్లు అంటు న్నారని ఇప్పుడు క్యామ మల్లేష్ కు పూర్తి మద్దతు ఇచ్చి 50,000 మెజార్టీతోని క్యామ మల్లేష్ యాదవ్ గెలిపించుకుంటామని అన్నారు. బచ్చ న్నపేట జనగాం నర్మెట్ట చేర్యాల కొముంవెల్లి మద్దూరు దూల్మిట్ట తరిగొ ప్పుల అన్ని మండలాల తిరిగి అడిగిన తెలుసు కున్నానని ఎవరిని అడిగినా మా గుర్తు కారే అంటున్నారని తెలిపారు

# దేవరాంపల్లి లో 35 వాహనాల సీజ్



కాటారం ఏప్రిల్ 22 ( జనం సాక్షి న్యూస్ ): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాటారం మండలం దేవరాంపల్లి లో సోమ వారం సాయంత్రం పోలీసులు కార్డన్ సెర్చ్ చేపట్టారు. కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో కొయ్యూరు, అడవి ముత్తారం ఎస్ఐ ల తో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు, సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరించినట్లైతే వంద నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ అభినవ్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా ఎన్నికలు సాఫీగా జరిగేందుకు ప్రజలు తమ ఓటు హక్కును అందరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 35 వాహనాలను సీజ్ చేశామని చెప్పారు. ఎనిమిది వాహనాలకు నంబర్ ప్లేట్లు లేవని అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేసినట్లయితే, వాహనంతో పాటు పిల్లలు, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని వివరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్ట రీత్యా చర్యలు చేపట్ట నున్నట్లు హెచ్చరించారు. 108 అంబులెన్స్ వాహనాలకు దారి ఇవ్వాలని, రోడ్డు భద్రతా నియమాలను అందరు వాహన చోదకులు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు, వాహన చోదకులు ఏర్పాటు చేసిన సమావేశం లో ఎస్ఐ అభినవ్ పేర్కొన్నారు.

# అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్, స్ట్రాంగ్ రూములను తనిఖీ

## రామగుండం సి పి ఎం శ్రీనివాసులు శ్రీనివాసులు కలెక్టర్ బాదావత్ సంతోష్



చెన్నూర్, ఏప్రిల్ 22 (జనం సాక్షి) పట్టణం లోనికి ష్టంపేట డిగ్రీ కళాశాల లోని స్ట్రాంగ్ రూములను, కోటపల్లి మండల లోని అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ ను రామగుండం సీపీ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ (ఐజి) మరియు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తనిఖీలు చేసి సూచనలు సలహాలు చేయడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కిష్టంపేట డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూములను మరియు కోటపల్లి మండల రాపనపల్లి గల అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందిని ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ అధికారులు 24/7 పకడ్ బందీగా విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ నిర్వహించే సమయంలో రాత్రివేళ రేడియం జాకెట్స్ ను ఉపయోగించాలని, అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం, విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్తే తగిన ధ్రువపత్రాలు వాటికి సంబంధించి లేని ఎడల డబ్బులను సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీ కి అప్పగించాలని, సూచించారు. పది లక్షల కంటే ఎక్కువ డబ్బు సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని తెలిపారు. చెక్ పో స్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి కావలసిన అవసరాలను వారు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్లు పరిశీలించడంతోపాటు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి అని రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, ఏ ఆర్ ఓ మేడం, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, శ్రీరాంపూర్ సిఐ మోహన్ ,చందు పవన్ చెన్నూర్ పట్టణ ఇన్స్పెక్టర్ రవీందర్, కోటపల్లి ఎస్సైరాములు ,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరూరి రమేష్ గారి గెలుపు ఖాయం



తొర్రూరు టౌన్: ఏప్రిల్ 21 (జనం సాక్షి) బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారి గెలుపు ఖాయం అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, తొర్రూరు అర్బన్ మండల ఇంచార్జీ రంగు రాములు అన్నారు. వరంగల్ పార్ల మెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారి గెలుపు కాంక్షిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో 260, 263, 268,269,272,273 బూత్ లలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రంగు రాములు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా మోదీ –బీజేపీ హవా కొనసాగుతోంది అని తెలిపారు.భారత్ ను విశ్వ గురువుగా చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ అగ్ర దేశాల సరసన నిలిచింది అని తెలిపారు.అరూరి రమేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధి కి బాటలు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు తాటి జగదీష్, నడిగడ్డ సందీప్,గడల శేఖర్,గంధం రాజు, శ్రీనివాస్ చారి,విజయ్ కుమార్, హరీష్, శ్రీనివాస్,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ యశ్వంత్,సాయి వివేక్,ఉపేందర్,ప్రభాకర్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద కుటుంబానికి చేయూత

## ఆర్థిక సాయం అందించిన సయ్యద్ హుస్సేన్



నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 22(జనం సాక్షి ):– విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇల్లు పాక్షికంగా దగ్ధం కాగా,అగ్ని ప్రమాదానికి గురై నిరాశ్రయులైన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ హుస్సేన్ వెంకటాపురం మండల పరిధిలోని ఏదిర గ్రామ పంచాయతీ యాకన్నగూడెం గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో గోగులపాటి రాణి కి చెందిన పూరిల్లు పూర్తి గా దగ్ధ మైపోయింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ప్రమాద వాశత్తు కరెంట్ షాట్ సర్క్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయని. చూస్తుండగానే ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. గోగులపాటి రాణి గుడిసెలో కిరాణా దుకాణం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. ఇంట్లో సుమారు రెండు లక్షలు నగదు, కరాణా సామాగ్రి ఇంటి వస్తువులు పూర్తి గా కాలిపోయినట్లు బాధితరాలు తెలిజేశారు.స్థానిక యువకులు మంటలు చల్లార్చి ప్రయత్నం చేసినప్పటికీ మంటల్ని అదుపు చేయలేకపోయారని వెల్లడిం చారు .విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి కొంత ఆర్థిక సాయం అందజేశారు.ప్రభుత్వ పరంగా ప్రమాదానికి గురైన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపిపి సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎ జోలికి వస్తే కబర్ధర్



లచింతల మనేపల్లి ఏప్రిల్ 21 (జనం సాక్షి) చింతల మనెపల్లి మండల కేంద్రంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో కార్జివెల్లి ఎంపీటీసీ భర్త చౌదరి రంగన్న మాట్లాడుతు గత మూడు నాలుగు రోజుల నుండి బీజేపీ ఎంఎల్ ఎ పాల్వాయి హరీష్ బాబు పై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ కు హెచ్చరిక జారీచేయడం జరిగింది ఎమ్ ఎల్ ఎ ను మరో సారి విష పదజాలంతో దూశిస్తే మీకు తగిన బుద్ధి చెప్పుతమని అన్నారు గంగాపూర్ ఎంపీటీసీ భర్త సుధాకర్ మాట్లాడుతు కాంగ్రెస్ నాయకులు పాల్వాయి హరీష్ బాబు. ను విమర్శించే స్థాయి మీది కాదు అని అన్నారు మూడు సార్లు ఎమ్ఎల్ ఎ కు పోటీలో ఇంటే కనీసం డిపాజిట్ ఓట్లు రానివారు కూడా ఎం ఎల్ ఎ ను విమర్శించే స్తాయి కాదు మీది అని అన్నారు ఎదుటి వారిని విమర్శించే ముందు మీ స్థాయి ఏమిటి అని తెల్సుకుని మాట్లాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీమాన్ నారాయణ చౌదరి రాజన్న దుబ్బుల మురళీ బాలాజీ ఛాపెల్ సత్తయ్య చౌదరి చేంద నగపురి మోహన్ కొంపరి మరయ్య డొకె రామన్న కుకడ్కర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలిఎంపీడీవో వీరేశం

భీమదేవరపల్లిఏప్రిల్ 22 (జనం సాక్షి) భీమదేవరపల్లి మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో ఎన్. వీరేశం సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాలైన తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ వివిధ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని కొత్తపల్లి, ముల్కనూర్, వంగర, రంగయ్యపల్లి గ్రామాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈపిఆర్ సంతోష్, వంగర పంచాయతీ కార్యదర్శి గుడికె ఒదులమధు,ఆయాపాఠశాలలప్రధానోపాధ్యాయులు, వివోల అధ్యక్షులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు



మహాదేవపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి ). మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న ఎన్ కౌంటర్ల దృష్ట్యా కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద ఎస్సై భవాని సేన ఆధ్వర్యంలో విస్తృత వాహనాలు తనకిత నిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ సరియైన ధృవపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. తనిఖీలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

